# హిందూపురం జోన్
# ఆంధ్రజ్యోతి

బుధవారం 01-09-2010 6

హిందూపురం, పెనుకొండ, లేపాక్షి, చిలమత్తూరు, గోరంట్ల, సోమందేపల్లి, రొద్దం, పరిగి


రంజాన్ వేళలు



ఇఫ్తార్ : 6.35
సహరీ : 4.49

## సంక్షిప్తం

### పోస్టర్ల విడుదల

**రొద్దం...** దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు తరలిరావాలని పిలుపునిస్తూ సీపీఎం, సీఐటీయుల ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదలచేశారు. ఈ సందర్భంగా మండల సీపీఎం అధ్యక్షులు ముత్యాలప్ప మాట్లాడుతూ కార్మికుల వేతనాలు, ఉద్యోగ భద్రత తదితర వాటిపై పోరాడేవిధంగా ఈనెల 7న సమ్మెకు పిలుపునిచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయు డివిజన్ కార్యదర్శి రమేష్, నూరుల్లా, ప్రకాష్, ఫక్రుద్దీన్, సీపీఎం నాయకులుశ్రీరాములు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

### రేపు పింఛన్ల పంపిణీ

**గోరంట్ల...** వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా మండలంలో గురువారం పింఛన్లు పంపిణీ చేస్తామని ఎంపీడీఓ శ్రీలక్ష్మి తెలిపారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### వీఆర్ఓల సంఘం ఎన్నిక

**గోరంట్ల...** ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ సంఘం ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ అధికారులమండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నాగిరెడ్డి విచ్చేశారు. జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులుగా మోహన్‌బాబు, కార్యదర్శిగా శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా కృష్ణమూర్తిలను ఎన్నుకోవడం జరిగింది. వీరు బాధ్యతలను ఏవిధంగా నిర్వహించాలనేది క్షుణ్ణంగా వివరించారు.

## ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే బీకే పార్థసారథి

పెనుకొండ,ఆగస్టు31(ఆన్‌లైన్) : పేద ప్రజలు రోగాల భారినుంచి ఆదుకోవడానికి ముందుకొచ్చి పెనుకొండలో ఉచితవైద్య శిబిరాన్ని నిర్వహించినా మెడ్విన్ ఆసుపత్రి ఔదార్యంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇలాంటి శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలంటూ ఎమ్మెల్యే బీకే పార్థసారథి అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో హైదరాబాదు నుంచి మెడ్విన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక ఆఫీసర్స్ క్లబ్ ఆవరణంలో మంగళవారం ఉచితవైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు బక్సంపల్లి రామకృష్ణ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని పెనుకొండ నియోజకవర్గం నుంచి ఎక్కువ మంది ప్రజలు క్యాన్సర్, గుండె జబ్బులతో మెడ్విన్ ఆసుపత్రికి వెళ్తున్నారని వీటిని దృష్టిలో ఉంచుకుని వ్యాధులను ముందుగా గుర్తించి చికిత్సలు నిర్వహించాలని ఆసుపత్రి సిబ్బంది ఇక్కడ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. డాక్టర్ శివ కుమార్, రాజకు మా ర్ 200 మందికిపైగా రోగులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాధవనాయుడు, నాగలూరు నారాయణస్వామి, జెడ్పీ టీసీ శ్రీనివాసులు, చంద్ర, ముత్యాలు, కన్నాస్వామి, జయరామిరెడ్డి, వెంకటు రామిరెడ్డి, క్లబ్ కార్యదర్శి శివరా మకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీకే పార్థసారథి

## డ్రైవర్ అరెస్టు

సోమందేపల్లి,ఆగస్టు31(ఆన్‌లైన్) : మండల పరిధిలోని గుడ్డం నాగేపల్లి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ వడ్డే శ్రీనివాస్‌ను అరెస్ట్‌చేసినట్టు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్ర గాయా లపాలవ్వగా మరో ముగ్గురు స్వ ల్పంగా గాయపడడం జరిగింది. డ్రైవర్‌ను పెనుకొండ కోర్టులో హా జరుపరిచినట్టు ఎస్ఐ తెలిపారు.

## ఇంటర్వ్యూ Interview

### రక్షణగోడల నిర్మాణానికి చర్యలు



నాగరాజు, ఆర్అండ్‌బి జేఈ

**ప్ర :** గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే రహదారుల్లో గుంతలున్నాయి. వీటి మరమ్మతులకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు.

**జ :** రక్షణ గోడల నిర్మాణానికి చర్యలు తీ సుకుంటాం.

**ప్ర :** రోడ్ల పక్కన ఎండిన చెట్లను ఏవిధంగా వేలం వేస్తారు.

**జ :** కార్యాలయం ద్వారా ఆయా గ్రామప్రజలకు సమాచారం అందించి నిర్ణయించిన తేదీ ప్రకారం బహిరంగ వేలం వేస్తాం.

**ప్ర :** మోరీలవద్ద సేఫ్టీవాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడంలేదని విమర్శలున్నాయి.

**జ :** ప్రతి పాదనలు ఇప్పటికే పంపాం. నిధులు విడుదలైన వెంటనే రక్షణ గోడలు నిర్మిస్తాం.

**ప్ర :** ప్రస్తుతం ఏఏ పనులు నిర్వహిస్తున్నారు.

**జ :** హిందూపురం - మడకశిర రోడ్డుమీ దుగా త్వరలో కోటి రూపాయలతో పనులు ప్రారంభించ నున్నాం. అదేవిధంగా కోన మల్లికా ర్జున స్వామి ఆలయానికి జాతీయ రహదారినుంచి పనులు ప్రారంభించడానికి ప్రతిపాదనలు పంపాం.

**(ఆన్‌లైన్-పెనుకొండ )**

## ఎరుకల జెండా ఆవిష్కరణ

హిందూపురం టౌన్,ఆగస్టు31(ఆన్‌లైన్) : ఎరుకల హక్కులపోరాట సమితి జిల్లా కన్వీనర్ ఆంజినేయులు మణేసముద్రంలో ఎరుకల జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్టీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శంక రయ్య, జిల్లా మహిళాసమాఖ్య అధ్యక్షురాలు శారదమ్మ హాజరయ్యారు. జెం డా ఆవిష్కరణను మణేసముద్రంలో అశ్వర్థప్ప, హిందూపురంలో ఆంజినే యులు, గోళ్ళాపురంలో సర్పంచ్ భర్త ఆదినారాయణ ఆవిష్కరించారు. జెండా ను ఆవిష్కరించిన ప్రాంతంలో ఏకలవ్యకాలనీగా నామకరణం చేశారు. శంకరయ్య మాట్లాడుతూ ఎరుకులకు ప్రభుత్వం రాజకీయ ప్రాధాన్యాత కల్పించా లన్నా రు.

**రొద్దం...** ఎరుకల స్వీయ గౌర వాన్ని సమాజానికి చాటే విధంగా జెండా ఎగరవేసే కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. రొ ద్దం ఎస్టీ కాలనీలో నాయకులు అంజినప్ప, నారాయణప్ప తదితరులు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఆంజి నేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, గౌరవసలహా దారుడు నాగన్న, స్థానిక నాయ కులు కిష్టప్ప, నాగరాజు, గంగాధర, విశాలమ్మ, అశ్వర్థప్ప తది తరులు పాల్గొన్నారు.

## 'విద్యార్థి నాయకులను విడుదల చేయాలి'

హిందూపురం టౌన్,ఆగస్టు31(ఆన్‌లైన్) : ఏబీవీపీ రాష్ట్రకమిటీ ఆదేశా లమేరకు కలెక్టరేట్ వద్ద శాంతీయుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులపై లాఠీచార్జీచేసి అరెస్ట్‌చేయడం హేయమైన చర్యఅని అభివర్ణించారు. ప్రైవేట్ పాఠశాల, కళాశాలలు విద్యావ్యాపారానికి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తున్న నాయకులపై ఈ విధమైన చర్యలు చేపట్టడంపట్ల ప్రభుత్వం పరోక్షంగా మద్దతునిచ్చినట్టేనన్నారు. అరెస్ట్‌చేసిన నాయకులను వెంటనేవిడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా

## రక్తదాన శిబిరం



ఆసుపత్రి ప్రాంగణంలో సూపరింటెండెంట్‌తో చర్చిస్తున్న అంబికా

హిందూపురం టౌన్, ఆగస్టు 31(ఆన్‌లైన్) : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించే రక్తదాన శిబిరంకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కాంగ్రెస్‌ఇన్‌చార్జ్ అంబికా లక్ష్మీనారా యణ కోరారు. రక్తదానం ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యా లపై సూపరింటెండెంట్ లకేంద్రనాథ్‌తో చర్చలు జరిపారు. అదేవిధంగా నేత్ర దాన నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అంబికా తెలి పారు. మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ లోకేంద్రనాథ్, ఆసుపత్రి సి బ్బందితో సమావేశమయ్యారు. గురువారం ఆసుపత్రి ప్రాంగణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించుటకు ఏర్పాట్లను చేస్తున్నట్టు తెలిపారు.

## 'దళితుల సమస్యలపై ఉద్యమిస్తాం'

సోమందేపల్లి, ఆగస్టు 31(ఆన్‌లైన్) : గ్రామీణ ప్రాంతాలనుంచి గ్రామస్థాయిలోనుంచి దళితుల సమస్యల సాధనపై శాంతీయుతంగా ఉద్యమిస్తామని సమాఖ్య జిల్లా అధ్యక్షులు నారాయణ తెలిపారు. దళితసమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని సోమందేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యకేంద్రంలోని రోగులను పాలు బ్రెడ్డును పంపిణీ చేయడం జరిగింది. మొదటిసారిగా 2004 ఆగస్టు8న కర్నూల్‌లో ఆవిర్భావ దినోత్సవం జరిగిందని అప్పటినుంచి ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో ఆవిర్భావ దినోత్సవం జరపడం ఆనవాయితీగా వస్తోందన్నారు. గ్రామీణప్రాంతాలలో నేటికీ దళితులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో క్రెడ్స్ నరసింహమూర్తి, హను మంతు, జూలుకుంట సర్పంచ్ నారాయణ, సూరి, కిష్ట తదితరులు పాల్గొన్నారు.

## సినిమా గైడ్

**హిందూపురం**

| | |
|---|---|
| **లక్ష్మీ** | - సాల్ట్ |
| **గురునాథ్** | - సయ్యాట |
| **శ్రీనివాస** | -స్నేహగీతం |
| **విష్ణు** | -మర్యాద రామన్న |
| **అమృతమహల్** | -డాన్‌శీను |
| **బాలాజీ** | -ఎల్ బోర్డు |
| **సూర్య** | -మాసూకా |
| **గోరంట్ల** | |
| **సిటిసి** | -డాన్‌శీను |
| **ఆర్ కె** | -యముడు |
| **ఎస్‌విటి** | -దిగ్రేడ్జ |
| **పెనుకొండ** | |
| **గణేష్** | -డాన్‌శీను |
| **శ్రీ వెంకటేశ్వర** | -మర్యాదరామన్న |
| **శ్రీనివాస** | -యముడు |
| **పద్మావతి** | -ఝుమ్మందినాదం |

## గ్యాస్ సమాచారం

**హెచ్‌పి గ్యాస్ :-** 27-8-10 న బుక్ చేసుకున్న వినియోగదారుల కు 340 సిలిండర్లు పంపిణీ చేశా రు.

**ఇండేన్ గ్యాస్ :-** 18-8-10 న బు క్ చేసిన వారికి సిలిండర్లు పంపిణీ చేశారు.

**పరిగి ఇండేన్ గ్యాస్ :-** 26 వ తేదీ బుక్ చేసుకున్న వారికి పంపిణీ చేశారు.

## మన చిలమత్తూరు మండలం

### గత వారం సమీక్ష



అక్షరభారతి కో-ఆర్డినేటర్లకు శిక్షణ

**24న :** కనిశెట్టిపల్లి సమీపంలో సుబ్బరాయప్ప అనే వృద్ధుడు రోడ్డుప్రమాదంలో మృతిచెందారు.

**25న :** నల్లబొమ్మలపల్లిలో లక్ష్మీనారాయణ అనే వ్యక్తి బావిలోపడి ఆత్మహత్య చేసుకున్నారు.

**26న :** చిలమత్తూరులో భారతి అనేవివాహిత ఊరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

**27న :** మధురేపల్లిలో షిరిడీసాయి విగ్రహ ప్రతిష్టాపన చేశారు.

**28న :** వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

**29న :** ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు కోసం ఎమ్మెల్యేలు అబ్దుల్‌ఘని, పార్థసారథిలు భూమి పూజచేశారు.

**30న:** ఉస్మానియా విశ్వవిద్యాల యంలో ఉపాధ్యాయుల పై దాడికి ని రసనగా విద్యాలయాలు మూసివేశారు.

-ఆన్‌లైన్, చిలమత్తూరు

## మీ కోసం అధికారుల ఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| తహసీల్దార్ | రామ్మూర్తి | 9493188869 |
| మునిసిపల్ కమిషనర్ | దుర్గాప్రతాప్ | 9849905853 |
| రవాణాశాఖాధికారి | ప్రతాప్ | 9848528338 |
| వాణిజ్య పన్నుల అధికారి | జాన్‌శ్రీనివాసులు | 9849184619 |
| మండల అభివృద్ధి అధికారి | ఆదినారాయణ | 9490610515 |
| డీఎస్‌పీ | వెంకటేశ్వరరావ్ | 9440796840 |
| వన్‌టౌన్ సీఐ | శ్రీనివాసులు | 9440796844 |
| పరిశ్రమల డీజీఎం | జీఎస్‌రావ్ | 9705341115 |
| వ్యవసాయశాఖ ఏడీ | గణపతి | 9505518182 |
| పట్టుపరిశ్రమ శాఖ ఏడీ | దుర్గాప్రసాద్ | 9866699187 |